చెన్నై | శుక్రవారం |
జనవరి | 4 | 2019
సాక్షి

హాకీ క్రీడాకారులకు ప్రపంచస్థాయి శిక్షణ

మాట్లాడుతున్న భాస్కర్

హాకీ క్రీడలో మెళకువలు నేర్పిస్తున్న దృశ్యం

భారత హాకీ మాజీ కెప్టెన్ భాస్కరన్ వెల్లడి

కొరుక్కుపేట: హాకీ క్రీడాకారులు, ఔత్సాహికుల కోసం శ్రీ రామచంద్ర ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్‌లోగల స్పోర్ట్స్ సైన్స్ సెంటర్‌లో ప్రపంచ స్థాయి శిక్షణ అందజేయనున్నట్లు భారత మాజీ హాకీ కెప్టెన్, ఒలింపిక్ గోల్డ్ మెడలిస్ట్ వి. భాస్కరన్ వెల్లడించారు. శ్రీ రామచంద్ర వర్సిటీలోగల స్పోర్ట్స్ సైన్స్ సెంటర్, హాకీ ఆపరేషన్స్ డైరెక్టర్‌గా వి.భాస్కరన్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా గురువారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వి.భాస్కరన్‌తో పాటు సెంటర్ డైరెక్టర్, డాక్టర్ ఎస్ ఆర్ముగం, స్పోర్ట్స్ మెడిసిన్ వైద్యులు డాక్టర్ కె.ఎ. త్యాగరాజన్ పాల్గొన్నారు. డాక్టర్ ఆర్ముగం మాట్లాడుతూ ఈ సెంటర్ ద్వారా త్వరలో ప్రపంచస్థాయి ఆస్ట్రో టర్ఫ్‌తో కూడిన హాకీ మైదానం ఏర్పాటుచేస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వ శాఖలో ఇండియా పథకం కింద క్రీడల అభివృద్ధి శాఖ శ్రీ రామచంద్ర స్పోర్ట్స్ సైన్స్ సెంటర్‌ను అనేక క్రీడల శిక్షణ కేంద్రంగా గుర్తింపు ఇచ్చిందన్నారు. భాస్కరన్ మాట్లాడుతూ ఈ సెంటర్‌లో పిల్లలకు పదేళ్ల నుంచే శిక్షణ అందజేసి అంతర్జాతీయ క్రీడాకారులుగా రాణించేందుకు కృషి చేస్తామన్నారు. ఇందులో కొత్తగా హాకీ అకాడమీ ఏర్పాటుచేస్తామని వెల్లడించారు.